ప్రణాళికా లక్ష్యాలను అధిగమించిపోతున్న చైనా
పరిమిత లక్ష్యాలనుకూడా దిగజార్చుతున్న ఇండియా

వ్యవసాయ పారిశ్రామిక, విద్యారంగాల్లో చైనాలో అద్భుత పురోభివృద్ధి

మనదేశంలో రెండవ పంచవర్ష ప్రణాళికను కుదించడం జరుగుతూ ఉంది. వివిధ పరిశ్రమలలో, వ్యవసాయంలో, విద్యా వైద్య సదుపాయాలలో మొదట ప్రకటించిన లక్ష్యాలను బాగుగ వంతుకు పైగా అప్పుడే తగ్గించివేయడం జరిగింది. మిగిలిన వానిని సాధించడానికి, అమెరికా అప్పు పెట్టినకే సాధ్యం కాదంటూ గుత్త పరిశ్రమాధికారులు, పంత్, మొరార్జీల దీవాలాపాలు ప్రారంభించారు. ఇచ్చట ప్రజలకు కావలసిన గుడ్డలు, నూనెగింజలు, చక్కెర ఇతర వస్తుసముదాయాన్ని మరింత తగ్గించి, ఎక్కువ ధరలకు అమ్మవలసినదని, విదేశాలకు తక్కువ ధరలకయినా ఎగుమతి చేయమని, గుత్త పరిశ్రమాధికారులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు చేస్తూవుంది ప్రణాళికకు కావలసిన ధనాన్ని భూస్వాములు, రాజులు, నవాబులు, గుత్త పరిశ్రమాధికారులపైన అధిక పన్నులవేసి వసూలు చేయడానికి పూనుకోవడంలేదు. కరిష్ట ఆదాయపరిమితి నిర్ణయించి, దానికి మించి వచ్చే ఆదాయాలను, లాభాలను ప్రభుత్వం స్వాధీనపరచుకొని ప్రణాళికను జయప్రదం గావించడానికి పూనుకోవడంలేదు గ్రామసీమలలో సగం జనభాకు పైగా నున్న భూమిలేని వారికి భూములిచ్చి వారి స్వయాత్మకశక్తిని విడుదలచేసి అధిక పంటలను పండించడానికి, జాతీయ పునర్నిర్మాణానికి పూనుకోవడం లేదు. కార్మికులకు, మేధావులకు పని కల్పించడానికి కనీస జీవనభృతికి కావలసిన చేతనాలు నిర్ణయించడానికి పూనుకోవడంలేదు. ఇది నెహ్రూగారి "సోషలిస్టు తరహా" సమాజ నిర్మాణం, మనదేశంలో జరుగుతున్న తీరు.

చైనాలో రెండవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు ఆరు నెలల క్రితం ప్రకటించబడినవి. నేడు అవి అత్యంత స్వల్పమని, దానికి రెండు రెట్లు, మూడు రెట్లు అధికంగా సాధించడానికి చైనా ప్రణాళికం ముందుకు వస్తూవుంది. ఇప్పటికప్పటికే అశ్చర్యకరమైన అభివృద్ధిని సాధించారు ఆ సాధించినవి, మన పత్రికలలో వేనోళ్లను ఇంతవరకు రానందున యీ వ్యాసంలో క్లుప్తంగా వివరించడానికి పూనుకుంటున్నాను. "పెకింగ్ రివ్యూ" (చైనా నుండి వెలువడే ఇంగ్లీషు వార పత్రిక) న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ దినపత్రి బులిటెన్‌లమీద ఆధారపడి వ్రాస్తున్నాను.

వ్యవసాయాభివృద్ధి

చైనాలో సాగు అయ్యే భూమి 25 కోట్ల ఎకరాలు. అందులో గత నాలుగేళ్ల ఏండ్లనుండి నీటిపారుదల వసతులు కల్పించిన భూమి 4 కోట్ల ఎకరాలు మాత్రమే. చైనాలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రజాప్రభుత్వం ఏర్పడినది మొదలు 1957 అక్టోబరు ఒకటవ తేదీనాటికి మరో 4 కోట్ల 50 లక్షల ఎకరాలకు నీటి పారుదల వసతులు ఏర్పాటు చేయడంజరిగినవి. కాని గత అక్టోబరు ఆరంభంనుండి మే నెలాఖరువరకు, మరో 6 కోట్ల 60 లక్షల ఎకరాలకు నీటిపారుదల వసతులు కలుగజేయబడినవి 25 కోట్ల ఎకరాలలో 15 కోట్ల ఎకరాలకు అంటే నూటికి 60 పాళ్ళు నీటిపారుదల వసతులు ఏర్పాటుచేయబడినవి. మరూరు 10 కోట్లమంది స్త్రీ పురుషులు, నూతులు, చిన్న చెరువులు, నదుల నుండి కాలువలు, చిన్న పెద్ద ప్రాజెక్టులు నిర్మించడానికి ఎర్పాటు కిచ్చిన ప్రతి రాష్ట్రంలోను, ప్రతి "కమ్యూన్"లోను (3-5 లక్షల జనాభా కల్గిన పరిపాలనా విభాగం చైనా అంతట 2000 వీరులున్నాయి) పని చేయడం జరిగింది. ఈ రీతిగా నీటి పారుదల వసతుల నిర్మాణం రాబోయే మూడు నాలుగేండ్లుకూడా సాగించి చైనాలోని సాగుయోగ్యభూమి కంతటికి దాదాపు నీటిపారుదల వసతి 1962 నాటికి ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నారు

ఇకనూగాక మూడున్నరకోట్ల ఎకరాల పల్లపు భూమిని — తేలికగా నీటిలో మునిగిపోయి, పంటకు పనికి రాకుండా పోయేభూమిని — బాగుచేసి సాగులోకి తీసుకు వచ్చారు. ఒక కోటి 50 లక్షల ఎకరాల ఊసర భూములను పంట భూములుగా మార్చగలిగారు. 5 కోట్ల ఎకరాలలో అడవులు పెంచడానికి చెట్లు నాటినారు. చైనాలో మరో 25 కోట్ల ఎకరాల భూమిని (రాబోయే 20-30ఏండ్లలో) కొత్తగా సాగులోనికి తేడానికి కృషి చేస్తున్నారు.

ఈ సంవత్సరం నిర్మించిన నీటి పారుదల వసతులలో అనేక రకాలున్నాయి. కొన్ని 50 రోజులు వరుసగా వర్షాలు పడకపోయినా పంటలు దెబ్బతినకుండా కాపాడుకోగలిగేవి మాత్రమే. ఇలాంటివానిని అభివృద్ధి చేయడానికి మరిన్ని అదనపు రోజులకు పంటలకు నీటి సదుపాయాలు కల్గించడానికి పూనుకుంటున్నారు.

ఎరువులు

అక్టోబరు, మార్చి నెలలలో 15 0 కోట్ల టన్నుల ఎరువును సేకరించారు. ఇందులో ఎక్కువభాగం పండుమట్టి, మిగిలినది పేడ, పెంట, గడ్డి, కంపోస్టు వగైరాలతో కూడుకున్నది. ఒక్కొక్క పంటకు ఎకరానికి సుమారు 50 టన్నుల ఎరువు వేయడానికి వీలయింది 1959 సంవత్సరం వ్యవసాయ తరుణానికి స్థానికంగా దొరికే లోహాలు, రసాయనిక పదార్థాలనుండి ఎరువులను ఉత్పత్తి చేయడానికి పనికివచ్చే చిన్నచిన్న ఫ్యాక్టరీలను వేల సంఖ్యలో ఎర్పాటు కచ్చట నిర్మిస్తున్నారు. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక విషాలను తయారుచేసే చిన్న ఫ్యాక్టరీలు, వ్యవసాయ పనిముట్లను మరమ్మతుచేసే చిన్న ఫ్యాక్టరీలు మొత్తం 50 వేలు నిర్మిస్తున్నారు. మొత్తము చైనా అంతటా గ్రామ యూనియన్‌లు (షియాంగు - 5 వేలు మొదలు 20 వేల జనాభా వరకు గల గ్రామ సముదాయము. ప్రాథమిక పరిపాలనా విభాగము) 30 వేలున్నాయని మనం జ్ఞాపకం పెట్టుకుంటే, యీ స్థానిక ఎరువులు, వ్యవసాయపనిముట్ల ఫ్యాక్టరీలు ఎంత విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారో స్పష్టమవుతుంది.

ఈ ఫ్యాక్టరీలు 20కోట్ల టన్నుల రసాయనిక ఎరువులు, మిశ్రమములు కోటి టన్నుల క్రిమి సంహార విషాలను తయారు చేస్తాయి. దీనిని అమ్మోనియా సల్ఫేటు, ఫాస్ఫేటులలో చెప్పాలనిపిస్తే 3 లేక 4 కోట్ల టన్నుల సల్ఫేటు, ఫాస్ఫేటు తయారవుతుంది. ఇదిగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యాన నున్న పెద్ద రసాయనిక ఎరువు ఫ్యాక్టరీలలో యీ సంవత్సరాంతానికి 14 లక్షల టన్నులు తయారుచేస్తారు. అంటే మనదేశములోని సింధ్రీ ఫ్యాక్టరికి మూడురెట్లు తయారు చేస్తారు. వారి రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు (1962 ఆఖరుకు) సుమారు కోటి టన్నుల సల్ఫేటు, ఫాస్ఫేటులను తయారు చేస్తాడు.

పనిముట్లు

నీటి పారుదల వసతులు పెరిగే కొద్దీ, ఇదివరకు మెట్టపైరులు వేసే చోట్ల వరి పంట, ఒక పంట పండించే చోట్ల రెండు పంటలు పండించడానికి రైతులు పూనుకుంటున్నారు. (చైనాలో 8 ఏండ్ల క్రితమే అందరికీ భూములిచ్చారు కాబట్టి వ్యవసాయ కూలీలు నేడు లేరు). చైనా గ్రామసీమలలో నివసించే 50 కోట్ల మంది జనాభాలో పనిచేయగల్గిన వారికంతా పని చూపించినా, నీటిపారుదల వసతుల నేర్పరచడానికి, వానిని ఉపయోగించి అదనపు పంటలు పండించడానికి కావలసినంత మంది మనుష్యులు లేకపోయారు పాత పనిముట్లతో, పాత పద్ధతులలో వ్యవసాయంచేయడం సాధ్యం కాకపోయింది. దీని ఫలితంగా ప్రతి గ్రామంలోను, ప్రజలు తమ సృజనాత్మక శక్తితో అనేక పనిముట్లు కొత్తవి తయారు చేయడానికి పూనుకున్నారు. ఇవి అన్నీ స్థానికంగా ఉండే కలప, ఇనుము లతో స్థానిక వడ్రంగులు, కమ్మరి వృత్తివారులు, సహకార సంఘాలు, ప్రజలు తేలికగా పెట్టగల కొద్దిపాటి పెట్టుబడితో తయారు చేయడానికి వీలయినట్టివి.

బావులు త్రవ్వడానికి ఒక కొత్త రకమయిన బోరింగు డ్రిల్లు నిర్మించబడింది. అంతకు ముందున్న దానికన్న ఇది 77 రెట్లు పనిచేస్తుంది ఇది వరకు మట్టిని బరువుగా, కావడితో మోసేవారు. నేడు కావడికి బదులు కొయ్యా వాగనులు, కొయ్యా రైలు పట్టాలమీద మట్టిని దూరంగా తీసుకు పోవడానికి విస్తృతంగా ఉపయోగించారు. 80 మంది చేసే పనిని ఒకరు యీ వాగనులో చేయవచ్చు అదేరీతిగా గోతులనుండి కాలువల నుండి మట్టి పైకి కట్టలమీదికి తేవడానికి, కొయ్యతో, వెదురు బొంగులతో చేయబడిన కప్పీయంత్రము, తోడుకొనే పనిముట్లను తయారు చేశారు.

భూములను దున్నడానికి, కొత్త రకమయిన ఉక్కు నాగళ్ళు లోతుగా దున్నడానికి రెండు ఇనుప పటికలు గల నాగళ్ళు తయారు చేయబడినవి ఈ నాగలి 12 అంగుళాలు లోతు దున్నడానికి వీలవుతుంది. దున్నిన భూమిని చదును చేయడానికి కిలుపు వగైరాలను త్రవ్వి చేయడానికి డిస్కు బ్లిటేటరులు చేయబడ్డాయి.

వరి నాటడానికి 48 జేతులున్న ఉక్కు యంత్రాన్ని తయారుచేశారు. దీనిని దున్నపోతులు యీడ్చుకు టూ పోతే, వరి మొక్కలను బురదలో నాటుకుంటూ పోతూ ఉంటుంది. ఒకమనిషి రోజుకు ఎకరాలు వరి నాటు చేయడం సాధ్యమవుతుంది

గోధుమ కోయడానికి, జుట్టు కత్తిరించే గ్రాపు మిషనులాగ క్లిప్ చేసే యంత్రాన్ని మరొకటి తయారు చేశారు గింజలు చల్లడానికి, ఎరువు చల్లడానికి ఒక పనిముట్టు కనిపెట్టబడింది. నీటిని పొలాలలోకి తోడడానికి వివిధ రకాల నీటి పంపులు తయారు చేయబడ్డాయి. ఈ సంవత్సరం 40 లక్షల అశ్వశక్తిగల మోటారులను నీటి పంపులకోసం గ్రామసీమలకు పంపించబడినా అవి చాలక స్థానికంగా యీ పనిముట్లు చేయబడ్డాయి. 120 లక్షల అశ్వశక్తి గల నీటి పంపులు గ్రామసీమలలో తయారుచేయబడ్డాయి.

ఒక్క హోనాను రాష్ట్రంలోనే యీ పనిముట్లద్వారా 650 కోట్ల రోజుల పనిని అదనంగా చేసి వ్యవసాయ పనులు పూర్తిచేయగలిగారు

పంటలు

నీటి పారుదల వసతులు, ఎరువులు, పనిముట్లు వీటి ఫలితం అదనపు పంటలలో కనబడింది వేసవి కాలంలో నూర్చిన గోధుమ తరతగ ఆహార ధాన్యాలు (రబీ పంటలు) గత సంవత్సరానికన్న కోటి 75 లక్షల టన్నులు అధికంగా పండినాయి. ఒక కోటి 10 లక్షల ఎకరాలలో కొత్తగా అదనంగా వరి సాగు చేస్తున్నారు. మరో 70 లక్షల ఎకరాలలో రెండవ పంటను కూడ వరి పండిస్తున్నారు. బంగాళా దుంపలు అదనంగా మరో కోటి ఎకరాలలోను, మొక్కజొన్న అదనంగా మరో 40 లక్షల ఎకరాలలోను పండిస్తున్నారు. ప్రత్తిని మొత్తం కోటి 50 లక్షల ఎకరాలలో పండిస్తున్నారు.

హుబాను రాష్ట్రంలో 2 లక్షల ఎకరాలలో, ఎకరానికి మూడు టన్నుల బియ్యం చొప్పున పండించారు. (టన్ను బియ్యము 100 శేర్ల కొలత బస్తాలు 10) చియాంగ్సి రాష్ట్రంలో తయారు సహకార క్షేత్రంలో ఎకరానికి 8 టన్నుల చొప్పున పండించారు. హోనాను రాష్ట్రంలో 170 వేల ఎకరాలలో మూడు టన్నుల వంతున గోధుమ పండించారు.

వ్యవసాయ పరిశోధన క్షేత్రాలలో, ఎకరానికి గోధుమ పంట 16.5 టన్నులు. ఎకరానికి బియ్యం 16.5 టన్నులు. ఒకేపంటలో చిపాను వ్యవసాయ క్షేత్రం, చిలుకడదుంపలు 890 టన్నులు, చెరుకు 600 టన్నులు పండించారు.

యాంగ్జీనదికి ఉత్తర ప్రాంతమంతా, 1967 నాటికి ఎకరానికి నేడు పండుతున్న అరటన్ను ఆహార ధాన్యాన్ని టన్ను ధాన్యం చేయాలనీ, అదేరీతిగా దక్షిణప్రాంతమంతా నేడున్న టన్ను ఆహార ధాన్యాన్ని రెండుటన్నులు చేయాలనీ లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నారు ఈ లక్ష్యాన్ని కొన్నిచందల జిల్లాలు (ప్రీనులు) 1959 నాటికే చేరతుంటామని ప్రతిజ్ఞ తీసుకున్నాయి. 1960 నాటికిగాని లేదా తప్పని సరిగా 1962 నాటికయినా ఆ ధ్యేయాన్ని చేరుకోగలమని అంచనా వేస్తున్నారు. అలా చేరుకోగల్గితే చైనాలో మొత్తం ఆహారధాన్యం 35 కోట్ల టన్నుల వరకు పెరగగలదని అంచనా వేస్తున్నారు. ఈ సంవత్సరం అంతానికి 22 లేదా 25 కోట్ల టన్నుల వరకు ఆహార ధాన్యాలను పండించగలమని ఆశిస్తున్నారు.

ఈ అభివృద్ధిని మనదేశంలో 1958 జూన్ వరకు పండించిన 6 కోట్ల 50 లక్షల టన్నుల ఆహార పంటలతో పోల్చిచూస్తే సోషలిస్టు సమాజానికి మనమెంత దూరంలో ఉందీ స్పష్టమవుతుంది

పారిశ్రామికాభివృద్ధి

"ప్రతి జిల్లాలో, (ప్రీనులో), ప్రతిగ్రామ యూనియన్‌లో (షియాంగులో)ను పరిశ్రమలను" నెలకొల్పాలి "మరింత అధికంగా త్వరితంగా, శ్రేష్ఠంగా, పొదుపుగా ఉత్పత్తి చేయాలి" అనే నినాదాలతో చైనాలో పారిశ్రామికాభివృద్ధి పట్టణాలకు, గ్రామాలన్నిటికీ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలి.

"దేశంలోని పెద్ద పెద్ద నగరాలను, మధ్యతరగతి పట్టణాలను, అన్నింటిని పారిశ్రామిక కేంద్రాలుగా మార్చివేయాలి. పరిస్థితులకు అనుకూలంగా ఉన్నచోటల్లా నూతన పారిశ్రామిక కేంద్రాలను అభివృద్ధి చేయాలి ప్రతిజిల్లా ముఖ్యపట్టణంలోను అధిక గ్రామయూనియనులను, అచ్చట సాధ్యమయిన స్థానిక పరిశ్రమలను నెలకొల్పాలి. అన్ని రాష్ట్రాలలోను, స్వపరిపాలనాధికారం గల పరగణా (Autonomous-region) లలోను దాదాపు అన్ని జిల్లాలలోను ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన పరిపాలనా ప్రాంత విభాగాలలోను (Special adminstrative regions) వ్యవసాయాదాయానికన్న పారిశ్రామికాదాయం హెచ్చుగా ఉండేటట్లు కృషి చేయాలి.

"దేశంలో అన్ని మూలలకు, రవాణా సౌకర్యాలు, పోస్టు, టెలికమ్యూనికేషన్లు, ఆధునిక పరికరాలు పద్ధతులతో ఏర్పరచాలి".

చైనాలోనున్న రెండువేల జిల్లాలలో 1500 లో బొగ్గు గనులు, రెండు మూడు వందల జిల్లాలలో ఇనుప గనులు కనుక్కోబడ్డాయి. వీటిని ఆధారం చేసుకొని, సుమారు ఒక వేయి జిల్లాలలో, ఒక బొగ్గుగని, ఒక చిన్న రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ, ఒక కార్బన్‌సైడ్ గ్యాస్ ఫ్యాక్టరీ, మూడు ఇనుమును తయారు చేయడానికి ఒక చిన్న కర్మాగారము (కొద్దిపాటి బ్లాస్టు ఫర్నేస్ (Blast Furnece) ఒక విద్యుద్యంత్రాగారం, అన్ని రకాల యంత్రాలను పనిముట్లను రిపేరు చేయగల ఫ్యాక్టరీని, కొద్ది సంవత్సరాలలో, కేవలం రెండు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడం సాధ్యమవుతుంది. దీని ఫలితంగా 40 లేక 50 పెద్ద పారిశ్రామిక నగరాలు, ఒక వందకు మించిన మధ్య రకాల పారిశ్రామిక పట్టణాలు, ఒక వేయి చిన్న పారిశ్రామిక పట్టణాలు నిర్మించబడుతాయి. రాబోయే 10 - 12 సంవత్సరాలలో విద్యుచ్ఛక్తి, ఉక్కు, బొగ్గు, యంత్ర పనిముట్లు పది లేక 20 రెట్లు పెరగడం అసంభవమేమీ కాదు.

స్థానికంగా చిన్న ఫ్యాక్టరీలను నిర్మించడానికి, అనువయిన మోడల్సు నిర్మించి పంపుతారు. 240 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల చిన్న యంత్రాగారం, దీనిని బొగ్గు, కట్టెలు లేక వడ్ల పొట్టు (ఊక)తో నడపవచ్చు. సంవత్సరానికి 5వేల టన్నుల మూడు ఇనుమును తయారు చేయగల కొలిమి కర్మాగారం, రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు, యంత్ర పనిముట్ల కర్మాగారాలు, చక్కెర ఫ్యాక్టరీలు వనమూలాలు (మోడల్సు) తయారుచేసి పంపుతున్నారు. ఇదిగాక స్థానిక పరికరణాలతో స్థానికంగా దొరికే ఖనిజాలతో కలపతో అనేక రకాలయిన చిన్న యంత్రాలు, పరిశ్రమలు స్థానికంగా నెలకొల్పుతున్నారు.

ఉదహరణకి కన్ఫ్యూషియస్ రాష్ట్రంలో 8 వేల పౌనల బీటు దుంపలను ఆడి 860 పౌనల చక్కెర రోజు తయారు చేయగల చక్కెర ఫ్యాక్టరీని 10 వేల రూపాయల ఖర్చుతో తయారు చేశారు. దీనిని నడపడానికి 20 మంది కార్మికులయితే సరిపోతారు. పెంగ్సి జిల్లాలో సంవత్సరానికి 10 వేల టన్నుల అమోనియం సల్ఫేటు, నైట్రోజేటు, ఫెర్రస్ సల్ఫేటును చౌకగా తేలికగా తయారుచేసే పద్ధతులను కనుక్కొన్నారు. ఈ పద్ధతులను అవలంబించి మరో 100 జిల్లాలలో వీనిని తయారు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలలోను యీ పద్ధతులను అనుకరించి ఎరువులు చేయడానికి పూనుకుంటున్నారు.

40 లేక 50 వేల రూపాయలతో 50 కిలోవాట్ల విద్యుద్యంత్రాగారాన్ని స్థానికంగా తయారుచేశారు. దీనితో 5 వేల జనాభాగల గ్రామానికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవచ్చు. ఏ కాలువలోనయినా రెండు మూడు అడుగుల ఎత్తునుండి నీరు పడితే అద్భుత విద్యుచ్ఛక్తిని తయారు చేయడానికి గ్రామస్థులు పూనుకుంటున్నారు. ఇలాంటి చిన్న చిన్న విద్యుత్యంత్రాగారాల వలన పట్టణాలకు, గ్రామాలన్నిటికీ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలి.

"దేశంలోని పెద్ద పెద్ద నగరాలను, మధ్యతరగతి పట్టణాలను, అన్నింటిని పారిశ్రామిక కేంద్రాలుగా మార్చివేయాలి. పరిస్థితులకు అనుకూలంగా ఉన్నచోటల్లా నూతన పారిశ్రామిక కేంద్రాలను అభివృద్ధి చేయాలి ప్రతిజిల్లా ముఖ్యపట్టణంలోను అధిక గ్రామయూనియనులను, అచ్చట సాధ్యమయిన స్థానిక పరిశ్రమలను నెలకొల్పాలి. అన్ని రాష్ట్రాలలోను, స్వపరిపాలనాధికారం గల పరగణా (Autonomous-region) లలోను దాదాపు అన్ని జిల్లాలలోను ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన పరిపాలనా ప్రాంత విభాగాలలోను (Special adminstrative regions) వ్యవసాయాదాయానికన్న పారిశ్రామికాదాయం హెచ్చుగా ఉండేటట్లు కృషి చేయాలి.

"దేశంలో అన్ని మూలలకు, రవాణా సౌకర్యాలు, పోస్టు, టెలికమ్యూనికేషన్లు, ఆధునిక పరికరాలు పద్ధతులతో ఏర్పరచాలి".

చైనాలోనున్న రెండువేల జిల్లాలలో 1500 లో బొగ్గు గనులు, రెండు మూడు వందల జిల్లాలలో ఇనుప గనులు కనుక్కోబడ్డాయి. వీటిని ఆధారం చేసుకొని, సుమారు ఒక వేయి జిల్లాలలో, ఒక బొగ్గుగని, ఒక చిన్న రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ, ఒక కార్బన్‌సైడ్ ఫ్యాక్టరీ, మూడు ఇనుమును తయారు చేయడానికి ఒక చిన్న కర్మాగారము (కొద్దిపాటి బ్లాస్టు ఫర్నేస్ (Blast Furnece) ఒక విద్యుద్యంత్రాగారం, అన్ని రకాల యంత్రాలను పనిముట్లను రిపేరు చేయగల ఫ్యాక్టరీని, కొద్ది సంవత్సరాలలో, కేవలం రెండు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించడం సాధ్యమవుతుంది. దీని ఫలితంగా 40 లేక 50 పెద్ద పారిశ్రామిక నగరాలు, ఒక వందకు మించిన మధ్య రకాల పారిశ్రామిక పట్టణాలు, ఒక వేయి చిన్న పారిశ్రామిక పట్టణాలు నిర్మించబడుతాయి. రాబోయే 10 - 12 సంవత్సరాలలో విద్యుచ్ఛక్తి, ఉక్కు, బొగ్గు, యంత్ర పనిముట్లు పది లేక 20 రెట్లు పెరగడం అసంభవమేమీ కాదు.

స్థానికంగా చిన్న ఫ్యాక్టరీలను నిర్మించడానికి, అనువయిన మోడల్సు నిర్మించి పంపుతారు. 240 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల చిన్న యంత్రాగారం, దీనిని బొగ్గు, కట్టెలు లేక వడ్ల పొట్టు (ఊక)తో నడపవచ్చు. సంవత్సరానికి 5వేల టన్నుల మూడు ఇనుమును తయారు చేయగల కొలిమి కర్మాగారం, రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు, యంత్ర పనిముట్ల కర్మాగారాలు, చక్కెర ఫ్యాక్టరీలు వనమూలాలు (మోడల్సు) తయారుచేసి పంపుతున్నారు. ఇదిగాక స్థానిక పరికరణాలతో స్థానికంగా దొరికే ఖనిజాలతో కలపతో అనేక రకాలయిన చిన్న యంత్రాలు, పరిశ్రమలు స్థానికంగా నెలకొల్పుతున్నారు.

ఉదహరణకి కన్ఫ్యూషియస్ రాష్ట్రంలో 8 వేల పౌనల బీటు దుంపలను ఆడి 860 పౌనల చక్కెర రోజు తయారు చేయగల చక్కెర ఫ్యాక్టరీని 10 వేల రూపాయల ఖర్చుతో తయారు చేశారు. దీనిని నడపడానికి 20 మంది కార్మికులయితే సరిపోతారు. పెంగ్సి జిల్లాలో సంవత్సరానికి 10 వేల టన్నుల అమోనియం సల్ఫేటు, నైట్రోజేటు, ఫెర్రస్ సల్ఫేటును చౌకగా తేలికగా తయారుచేసే పద్ధతులను కనుక్కొన్నారు. ఈ పద్ధతులను అవలంబించి మరో 100 జిల్లాలలో వీనిని తయారు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలలోను యీ పద్ధతులను అనుకరించి ఎరువులు చేయడానికి పూనుకుంటున్నారు.

40 లేక 50 వేల రూపాయలతో 50 కిలోవాట్ల విద్యుద్యంత్రాగారాన్ని స్థానికంగా తయారుచేశారు. దీనితో 5 వేల జనాభాగల గ్రామానికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవచ్చు. ఏ కాలువలోనయినా రెండు మూడు అడుగుల ఎత్తునుండి నీరు పడితే అద్భుత విద్యుచ్ఛక్తిని తయారు చేయడానికి గ్రామస్థులు పూనుకుంటున్నారు. ఇలాంటి చిన్న చిన్న విద్యుత్యంత్రాగారాల వలన

ఈ పారిశ్రామికాభివృద్ధిలో స్థానికంగా నెలకొల్పబడుతున్న చిన్న రకపు ఫ్యాక్టరీలు, మధ్యరకపు ఫ్యాక్టరీలు పెద్ద ఫ్యాక్టరీలతో పాటు ఒక ప్రముఖ పాత్ర వహిస్తూవున్నాయి. 1957 నాటికే చిన్న ఫ్యాక్టరీలను, చేతివృత్తుల ద్వారాను తయారుచేయబడే వస్తువులు కేవ పారిశ్రామిక ఉత్పత్తిలో సగము (50%) ప్రజలు కొనుక్కొనే వస్తువులలో నూటికి 90 పాళ్ళుగా ఉంటూ వచ్చాయి పెద్ద ఫ్యాక్టరీలలో తయారయ్యే వినియోగ వస్తువులు (Consumer goods) నూటికి పదిపాళ్లు మాత్రమే. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో, రిష్టపక్షాన, రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు, ఈ స్థానిక పరిశ్రమలు, వ్యవసాయంవలన దొరికే సంపదకన్న ఎక్కువ జాతీయాదాయాన్ని తెచ్చి పెట్టుతాయి.

కన్ఫ్యూషియస్ రాష్ట్రంలో 1957నాటికి స్థానిక పరిశ్రమలనుండివచ్చే ఆదాయం వ్యవసాయ ఆదాయంలో నూటికి 7 పాళ్లు మాత్రమే ఉండేది. రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి అది వ్యవసాయాదాయంలో నూటికి 80 పాళ్లుగా అభివృద్ధి చేయడానికి నిశ్చయించుకున్నారు. చియాంగ్సు రాష్ట్రంలో స్థానిక పరిశ్రమల నుండి వచ్చే ఆదాయం ఈ సంవత్సరాంతానికి వ్యవసాయ ఆదాయంలో నూటికి 80 శాతములుండేది. ఈ సంవత్సరమే 40 వేల చిన్న ఫ్యాక్టరీలు ప్రతి జిల్లాలో, ప్రతిగ్రామయూనియన్‌లో, ప్రతి సహకార క్షేత్రంలో ఏడో ఒకచిన్న పరిశ్రమ ఉండేటట్లు వెల కొల్పబడుతున్నాయి. యూనాను రాష్ట్రంలో ప్రతి జిల్లాలోను, ఒక చిన్న విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రం, బొగ్గుగనులు, మూడు ఇనుమునుతయారుచేసేచిన్నకర్మాగారాలు, వ్యవసాయ పనిముట్లు తయారు చేసే చిన్న ఫ్యాక్టరీలు, వ్యవసాయ పంటలను మార్కెటుకు అనుగుణ్యంగా తయారుచేసే ఫ్యాక్టరీలు (Proccssing Factories) ఏర్పాటుచేసుకొన్నారు. ప్రతి రాష్ట్రంలోను ఇదేరీతిగా జరుగుతున్నాయి.

కాన్సూ రాష్ట్రంలో 1958 మార్చి నెలలో ఖనుర పార్టీ కాంగ్రెసు సమావేశంలో మాట్లాడుతూ, చైనాలో నేడు సాగుతున్న సాంకేతిక విప్లవ లక్ష్యమేమిటో ఈక్రింది రీతిగా వివరించారు.

"జాతీయ ఆర్థిక విధానాన్నంతటిని, వ్యవసాయాన్ని, చేతి పరిశ్రమలతోసహా నూతన సాంకేతిక పునాదిపై ప్రణాళిక బద్ధంగా నిర్మించాలి. విస్తృత ఉత్పత్తికి కావలసిన ఆధునిక టెక్నాలజీయే యీ పునాది పీలయినచోట్లల్లా యంత్రాలను ఉపయోగించాలి. దేశంలోని ఉచ్చస్థాయి సందుకుంటూ ఉంది

ఈ పారిశ్రామికాభివృద్ధిలో స్థానికంగా నెలకొల్పబడుతున్న చిన్న రకపు ఫ్యాక్టరీలు, మధ్యరకపు ఫ్యాక్టరీలు పెద్ద ఫ్యాక్టరీలతో పాటు ఒక ప్రముఖ పాత్ర వహిస్తూవున్నాయి. 1957 నాటికే చిన్న ఫ్యాక్టరీలను, చేతివృత్తుల ద్వారాను తయారుచేయబడే వస్తువులు కేవ పారిశ్రామిక ఉత్పత్తిలో సగము (50%) ప్రజలు కొనుక్కొనే వస్తువులలో నూటికి 90 పాళ్ళుగా ఉంటూ వచ్చాయి పెద్ద ఫ్యాక్టరీలలో తయారయ్యే వినియోగ వస్తువులు (Consumer goods) నూటికి పదిపాళ్లు మాత్రమే. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో, రిష్టపక్షాన, రెండవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు, ఈ స్థానిక పరిశ్రమలు, వ్యవసాయంవలన దొరికే సంపదకన్న ఎక్కువ జాతీయాదాయాన్ని తెచ్చి పెట్టుతాయి.

కన్ఫ్యూషియస్ రాష్ట్రంలో 1957నాటికి స్థానిక పరిశ్రమలనుండివచ్చే ఆదాయం వ్యవసాయ ఆదాయంలో నూటికి 7 పాళ్లు మాత్రమే ఉండేది. రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి అది వ్యవసాయాదాయంలో నూటికి 80 పాళ్లుగా అభివృద్ధి చేయడానికి నిశ్చయించుకున్నారు. చియాంగ్సు రాష్ట్రంలో స్థానిక పరిశ్రమల నుండి వచ్చే ఆదాయం ఈ సంవత్సరాంతానికి వ్యవసాయ ఆదాయంలో నూటికి 80 శాతములుండేది. ఈ సంవత్సరమే 40 వేల చిన్న ఫ్యాక్టరీలు ప్రతి జిల్లాలో, ప్రతిగ్రామయూనియన్‌లో, ప్రతి సహకార క్షేత్రంలో ఏడో ఒకచిన్న పరిశ్రమ ఉండేటట్లు వెల కొల్పబడుతున్నాయి. యూనాను రాష్ట్రంలో ప్రతి జిల్లాలోను, ఒక చిన్న విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రం, బొగ్గుగనులు, మూడు ఇనుమునుతయారుచేసేచిన్నకర్మాగారాలు, వ్యవసాయ పనిముట్లు తయారు చేసే చిన్న ఫ్యాక్టరీలు, వ్యవసాయ పంటలను మార్కెటుకు అనుగుణ్యంగా తయారుచేసే ఫ్యాక్టరీలు (Proccssing Factories) ఏర్పాటుచేసుకొన్నారు. ప్రతి రాష్ట్రంలోను ఇదేరీతిగా జరుగుతున్నాయి.

కాన్సూ రాష్ట్రంలో 1957నాటికి స్థానిక పరిశ్రమలనుండివచ్చే ఆదాయం వ్యవసాయ ఆదాయంలో నూటికి 7 పాళ్లు మాత్రమే ఉండేది. రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి అది వ్యవసాయాదాయంలో నూటికి 80 పాళ్లుగా అభివృద్ధి చేయడానికి నిశ్చయించుకున్నారు. చియాంగ్సు రాష్ట్రంలో స్థానిక పరిశ్రమల నుండి వచ్చే ఆదాయం ఈ సంవత్సరాంతానికి వ్యవసాయ ఆదాయంలో నూటికి 80 శాతములుండేది. ఈ సంవత్సరమే 40 వేల చిన్న ఫ్యాక్టరీలు ప్రతి జిల్లాలో, ప్రతిగ్రామయూనియన్‌లో, ప్రతి సహకార క్షేత్రంలో ఏడో ఒకచిన్న పరిశ్రమ ఉండేటట్లు వెల కొల్పబడుతున్నాయి. యూనాను రాష్ట్రంలో ప్రతి జిల్లాలోను, ఒక చిన్న విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రం, బొగ్గుగనులు, మూడు ఇనుమునుతయారుచేసేచిన్నకర్మాగారాలు, వ్యవసాయ పనిముట్లు తయారు చేసే చిన్న ఫ్యాక్టరీలు, వ్యవసాయ

యువజనోద్యమం :

ఔత్సాహిక నాటక ప్రదర్శనలు: యువజన సంఘాల కర్తవ్యం

యువజనోద్యమాన్ని పునర్నిర్మించాల్సిన ప్రాముఖ్యత, అందరూ గుర్తిస్తున్నాము. పునర్నిర్మించేముందు జారి అభివృద్ధులను గమనించాలి. వారి అభివృద్ధులలో ప్రముఖ స్థానము వహించేది వైజ్ఞానిక కార్యక్రమాలు. 1948లోయువజనసంఘాలు, "ప్రజా నాట్యమండలి" నిర్మాణాత్మకంగా కృషిచేసి గ్రామ జీవితాన్ని చిత్రించే పాటలు, నాటికలు, నృత్య సమిష్టి గానాలు, గేయాలు, బుర్రకథలు, జముకుల కథలు ప్రదర్శించి ఆంధ్ర ప్రజల మన్ననలేగాక అఖిలభారత కీర్తిగార్జించాయి. రంగప్రయోగంలో మార్పులు, నటకులలో శాస్త్రీయ నటనాశక్తి పెరుగుదలించుట, హాస్యం మానవుడు అందు పాటలలోఉండే వస్తువునవస్యలను ఇతివృత్తాలుగా తీసుకొనుట, యివన్నీ నాటకరంగంలోఒకనూతన విప్లవాన్ని తెచ్చినవి. ప్రజా జీవిత సమస్యలు ప్రదర్శించి ప్రజల సమస్యను ప్రజలే పరిష్కరించుకొనే మార్గాలను జూపి వారిని చైతన్యవంత మొనర్చగల్గినది కనుక నాటకాల సంభవించిన ప్రాంతాలకు యితర ప్రాంతాలలో ప్రదర్శనలిచ్చి ధన, ధాన్య రూపములో వారికి సహాయపడుచేసే ప్రజల అభిమానాన్ని చూరగొనగల్గినది. కళా పరిషత్తు వార్షికోత్సవ పోటీలలో బహుమతులుంది కళాకారులందరి అభిమానాన్ని చూరగొన్నది. ప్రజా నాట్యమండలి ఉచ్ఛస్థితిలో నున్న సమయ ప్రభుత్వ దమనసీతిక్లిష్ట భిన్నమై పోయినది. అయినా నేటికీ దాని ప్రభావం మన నాటకరంగం మీద పనిచేస్తూనే యున్నది.

ఈ మధ్య గత కొలది సంవత్సరాలుగా యువజనోద్యమంతోబాటు అప్పుడే మనం వైజ్ఞానికరంగంలో ఎక్కువ అభివృద్ధి సాధించినవారమవుతాము. యువకులను మా ఛానాలనుండి మళ్ళించగలుగుతాము. ప్రదర్శకులు ఎక్కువగా సంక్రాంతి, దీపావళి, దసరా, సంవత్సరాదిపండుగలకు ప్రదర్శనలను యివ్వకచ్చును. అక్కడ సమయాల్లోజరిగే కోడిపందాలు జూదాలు మొదలగు వాటినుండి యువకులదృష్టిని మరల్చవీలవుతుంది. వాగ్వివాద పోటీలు, చర్చలు కొనసాగించి పండుగల సమయంలో వార్షికోత్సవాలు జరిపి ఆ పోటీలలో నెగ్గిన వారికి పుస్తకాలు మొదలైన బహుమతులిచ్చి వారి వారి ఉత్సాహాన్ని పెంపొందించాలి.

గ్రామాల్లో నాటక సమాజాలు అర్థికంగా హీనస్థితిలో నున్నవి. దీనికి తోడు స్త్రీ పాత్రల విషయం ఒక సమస్యగా తయారయింది. స్త్రీలను గూడా ప్రోత్సహించి, నాటక రంగంలో ప్రవేశింపజేసి వారి నెదుర్కొనే సమస్యలు గూడా ప్రదర్శించాలి. దీనికి సమాజాలు, నటులు ఆదర్శ ప్రవర్తన అలవరచుకోవటం ముఖ్యంగా అవసరం. ప్రదర్శనలలో టిక్కెట్లు పెడితేవాటికి విలువున్నట్లుకొన్ని సమాజాలు భ్రమపడుచున్నవి. ఆ విధంగా ప్రదర్శించుట వలన సమాజాలు అర్థికంగా చితికిపోయి మళ్ళీ మళ్ళీ ఆ రంగంలోకి పోనిపరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రదర్శనిచ్చుటలోగూడా మార్పు పద్ధతులను అనుసరించాలి.

గ్రామంలో నెలకు ఒక రూపాయి సభ్యులను ఒక బందమందిని చేర్చి వండి. రెండు మాసములకు ఒక ప్రదర్శన యివ్వండి. లేదా ప్రదర్శనయిచ్చి తదుపరి ప్రతి యింటికి వెళ్ళి రు. 200 రూపాయలు వసూలుండి, రు. 200 లు ప్రజల చందాల ద్వారా వసూలు జేసి మొత్తం రు 400/- రూపాయల జంత్ర సామాగ్రి సేకరించుకొన్నది. తదితర గ్రామాలు గూడా అలాటి సహాయాలను విని యోగించుకోవాలి. నాట్యమండలి సభ్యులు విశ్వాసము ప్రదర్శించి సమష్టి భావంతో మెలగాలి. ఇతర సమాజములకు సహాయ సానుభూతు లందించాలి.

గుంటూరు జిల్లాలో చాలా గ్రామాల్లో వైజ్ఞానిక దళాలున్నవి కాని ఒక రూపమేర్పడలేదు ఇటీవల "ఆంధ్ర నాటక సంఘ సమాఖ్య" నాటక ప్రదర్శనగురించి సిద్ధాంత పరిజ్ఞానము తగిన సలహాలు ఇచ్చి నాటకోద్యమాన్ని ఒకరూపములోనికి తీసుకొని వచ్చుటకు శాయశక్తులా కృషిచేస్తూనవచ్చినది. విజయవాడలో 8 రోజులు ఒక నాటక పాఠశాల, రాజమండ్రిలో 7 రోజులు ఒక పాఠశాలను నడపగల్గినది. అనుభవజ్ఞులైనఉపాధ్యాయులు, నాటకాన్ని ఎల్లాచదవాలి? పాత్రను ఎలా అర్థం చేసికోవాలి? మేక్ ఎలా చేసుకోవాలి? పౌరాణిక నటన, ఆధునిక నటన, నటునికికు కావలసిన సంస్కారము, సమాజ నిర్వహణ మొదలగు అంశములు వివరించారు. విద్యార్థులు వాటినుండి మంచి అనుభవం సంపాదించగల్గారు. అయితే ఆపాఠశాలలు అందరికి అందుబాటులోలేవు. అవే పాఠశాలలు జిల్లా తాలూకా స్థాయిలలో నడిపి గ్రామ యువకులకు గూడా తగినంత శిక్షణ యివ్వవచ్చును. మనకు కావలసిన నాటకానుభవజ్ఞులున్నారు. వారినిపిలిపించుకొనవచ్చును. దీనితోపాటు మనకు "నాట్యశ్రీ"వంటి కొన్ని పత్రికలు గూడా వస్తున్నవి. వానినుండి మనం తగిన పరిజ్ఞానాన్ని పొందాలి.

పై విషయాలను నాటక సమాజాలు, నటకులు, యువకులు పరిశీలించి ఔత్సాహిక నాటకరంగ పునరుజ్జీవనానికి తోడ్పడ వలె. ఆ స్థాయే మన యువజనోద్యమం గూడా కలిగివున్నదని సమ్యక్ జ్ఞానావిర్భూతమైన యీసున కిట తావు లేదు రోషానల జ్వాల లేదు! నలుగురతో నరకమైన స్వర్గమ్మగు నిశ్చయముగ! ఏకాకికి స్వర్గమైన దుర్గమ ఘోరారణ్యము! శోకాలను వీడియు సంతోషాలను పాడియు పెరు బాకాలను పూరించుము వైకుంఠమె వచ్చును దిగి! నీవే సర్వమ్ముగాదు నీవులేక జగతి లేదు! కారణమాత్రుడ వీవై కదలించుము కాలరథము.

— సత్యం

శ్రీ చిగురుపాటి వీరయ్య

నాటక కళారంగంలో కాత్కాలికంగా కొంత నిస్తబ్ధత ఏర్పడింది. యిటీవల రెండు, మూడు సంవత్సరాలనుండి ఎన్నో సాంఘిక నాటకాలు, నాటికలు వస్తూనే యున్నవి అని అంతవిశిష్టంగా లేవు. దుస్థితిలోమునిగిన తర్వాత కోలుకోడానికి కొంత కాలం పడుతుంది. ప్రథమ ప్రయత్నాలలో లోపాలుండవచ్చు అయినప్పటికీ ప్రయత్నాలను హర్షించి దోహదమివ్వాలి. వీటిని ప్రదర్శిస్తున్న వారు యువకులే. అంతేగాక విద్యార్థులుగూడా యిటీవల ఎక్కువగా నాటకకళపట్లఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. కొత్త నాటకాలు వచ్చి కొత్త ధోరణికి అలవాటు పడడం విద్యార్థులకు సులభ సాధ్యమైనట్లు యువకులకు గాదు. విద్యార్థులు గూడా నుండుకుపచ్చి వేసవిశెలవల్లో యువకులతో సమిష్టిగా నాటకరంగ పునర్నిర్మాణ కార్యక్రమాలు కొనసాగించాలి. వారికి కావలసిన సిద్ధాంత పరిజ్ఞానం అందివ్వాలి. విద్యార్థులు, యువకులు దళాలుగా ఏర్పడి కొత్త నాటకాలు తయారు చేసి, గ్రామప్రజలకు అభిరుచి గల్గిన తూపులను ప్రవేశపెట్టాలి. కొత్త రచయితలను రంగమీదికి తీసుకొనిరావాలి.

ఉదాహరణకు ఒక గ్రామంలో ప్రదర్శన యివ్వండి. దానినుండి ప్రజలు పొందిన ప్రబోధం ఏమిటో పరిశీలించండి. ఆనాటకంమీద వారికి అభిరుచి గల్గినదా? అని ప్రశ్నలు వేసికొన్నపుడు ఆ గ్రామీణ జీవితంలో ఏ ఏ సమస్య అన్నవో ఆలోచించి వాటిని ప్రతిబింబించే ప్రదర్శన లివ్వాలి. ప్రస్తుత నాటకరంగంలో ఆ అభివృద్ధి చాలతక్కువ. క్రాసుడుతో చితికిపోయే వారి గాథలు, వరకట్నాల బాధ తెర అయ్యేకుటుంబగాథలు, అస్పృశ్యతా నివారణ, లంచగొండితన నిర్మూలన, గ్రామ పారిశుధ్య సమస్యలు, ప్రజలు ఆరోగ్య పద్ధతులను అలవర్చుకొనే క్రమము, కుల మతాల పేరిట గ్రామాల్ని చీల్చి పాలించేవారి పోకడలు, శాంతి, మొదలైన సమస్యలను ప్రజల కళ్ళముందర చిత్రించి వారిని చైతన్యవంత మొనర్చాలి.

రచయిత నాటక సంఘాలకు, ప్రజలకు దూరమయితే మంచి నాటకాలు కలుగవు. తమ కళ్ళముందరి వాస్తవ జీవితాన్ని పరికించి వాటికి నాటకరూపం యిచ్చినవాడే అని ప్రజాదరణ పొందగలుగుతాయి.

శ్రీ మధ్వవిష్యద్గీత

సాంఖ్యయోగము

ఏమేమిది ఓ నరుడా!
ఇసులైతివి పామరుడా!
ఇంత జేలతన మదేల!
వీడ సించుట నీకు మేల!
వైక్లవ్యమ్మునలు నెట్టి
ధైర్యమ్మును చిక్కబట్టి
అమరలోక పథముబట్టి
పయనించగ లేచిరమ్ము!
నీకై యిట నిఖిల వస్తు
నిచయమెల్ల వేచియుండె!
అభ్రగంగ నీ యానతి
సందియమ్ము నిలచి పొంగె!
శిరమువంచె నిన్నుగాంచి
ధరాధరము వినయమ్మున
ధారాధర పటలి నీవు
చీకిన దిక్కరయుచుండె!
అంబరాంచలములను గొని
యవలీలగ ముడువగలవు!
పంచ మహా సముద్రముల
పదముపై చి దాటగలవు!
నీ నీడను జూచి నీవ
పూనితివే పారిపోవ?
వెనుకజూచి ముందుత్రోవ
నించుక యోచించలేవ!
సుఖమునుండి దుఃఖమ్మది
సుంత దూరమేని గలదె!
ఒడుదుడుకుల గడచి నడచి
యొడ్డు నీవు జేరవలద!
చీకటి వెల్గులకు మధ్య
రేఖ నెవరు గీసినారు!
పుడమి కన్న సంజ నొసట
తెడవి రెవరు భవిష్యమును!
విజ్ఞానపు శిఖర మెక్కి
వినువీధిని బాటత్రొక్కి
మనసు బల్బు మీటనొక్కి
మ్రానవతను గవేషించు!
కామన మదిలో గల్గిన
గల్గు క్రోధ; సుంత మాధ్య
మాపహించు; యుక్తా యు
క్త జ్ఞానమ్మే నశించు!
కామన యనునది సమ్యక్
జ్ఞానావిర్భూతమైన
యీసున కిట తావు లేదు
రోషానల జ్వాల లేదు!
నలుగురతో నరకమైన
స్వర్గమ్మగు నిశ్చయముగ!
ఏకాకికి స్వర్గమైన
దుర్గమ ఘోరారణ్యము!
శోకాలను వీడియు సం
తోషాలను పాడియు పెరు
బాకాలను పూరించుము
వైకుంఠమె వచ్చును దిగి!
నీవే సర్వమ్ముగాదు
నీవులేక జగతి లేదు!
కారణమాత్రుడ వీవై
కదలించుము కాలరథము.

— సత్యం

మధ్య ఆసియా అల్లకల్లోలం వలన కోయంబత్తూరులో ధరలు పెరిగాయి.

♦ ♦ ♦

జబల్‌పూర్ హైకోర్టు ఆందోళన సందర్భంలో 12 మంది లాయర్లు అరెస్టయ్యారు.

చిత్రసమీక్ష

(4 వ పేజీ తరువాయి)

భాగం, చిత్తశుద్ధితో తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించే పల్లెటూరి బడి పంతులు ఎదుర్కొనే కష్టాలకు సంబంధించినది. రెండవభాగం తమ కోసం సర్వస్వం త్యాగం చేసే తల్లితండ్రులను వాసులితనంలో సరిగా ఆదరించని కొందరు కుమారుల మనస్తత్వాన్ని చిత్రిస్తున్నది.

బడిపంతులు రంగన్న ఆదర్శ ప్రాయుడైన ప్రాథమిక పాఠశాలలో పాధ్యాయుడు పాఠశాల డబ్బు కాజేస్తున్న పంచాయితీ అధ్యక్షునితో మరీకు కాకపోవటానికి నిరాకరించి తన్నుతిరంగా ఎన్నో ఇబ్బందులకు గురి అవుతాడు.

అప్పులపాలై, రంగన్న తన కొడుకుల కిద్దరికి ఉన్నతవిద్య చెప్పిస్తాడు. వారు ఉద్యోగాలు సంపాదించి రెక్కలుతన్నగా పక్షుల్లా ఎగరంతకు వారు వెళ్ళిపోతారు. ఉద్యోగం విరమించుకొన్నతరువాత రంగన్న, ఆయనభార్య సీతమ్మ ఎలాబ్రతకడం అనే సమస్యవస్తుంది. కొడుకులిద్దరూ అప్పు పంచుకొన్నట్లుగా తల్లినిఒకరు, తండ్రిని మరొకరు పోషించేబాధ్యత తీసుకొంటారు. ఇలా విడిపోయిన ముసలి దంపతులు పడుతున్న కష్టాలే దేవనను కొడుకుల అర్థంచేసుకోలేక సరిగా కొంత నిరాదరణ కూడా చేస్తారు. ఇలాంటి కథలలో మామూలుగా జరిగేట్టే, ఏదో ఒక సంఘటన వల్ల తుదకు కొడుకులకు జ్ఞానోదయం కలుగుతుంది - ఇదీ కథ.

బడిపంతులుగా వి. ఆర్. పంతులు ఆయన భార్యగా శ్రీమతి యం. వి. రాజమ్మ బాగా నటించారు. పంచాయితీ అధ్యక్షుడి పాత్ర చాలా తమాషాగా ఉంది. ఇది చూస్తే ధార్వార్ సుబ్బరావుపేటలో రాజు నేమం ధరించిన వారిజ్ఞటన స్మరణకు వస్తుంది.

రంగన్న అల్లుడు పుల్లయ్య పాత్రలో పోస్యంతో కొన్ని పట్టు పంచాతనంకూడా జోడించటం ఈ చిత్రంలోని ప్రత్యేకత. సంగీతం కూడాబాగుంది. కథలో 'రాజబుండ్రి' 'లెజబాడ' పేర్లు వినబడుతున్నప్పటికీ పాత్రల పట్టూ, పోట్టూ వాతావరణం అంతా కర్నాటక ప్రాంతానికే.

ఈ చిత్రానికి వి. ఆర్. పంతులు దర్శకత్వం వహించారు.

—రామచంద్రరావు.

కేరళలో చిత్రాలకు స్టేట్ అవార్డులు

సంగీత నాటక ఎకాడమీ కేరళ చిత్రకళా కొన్ని కలలను ప్రకటించాలని అందకేసింది. అవార్డుపొందిన చిత్రానికి వినోదపు పన్ను మినహాయించాలని, కేరళప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టుల డాక్యుమెంటరీలు తీయాలని నిర్మాతలతో సంప్రదించాలని వివరించారు. కేరళ ఫిలిం పరిశ్రమనుగురించి సమగ్ర నివేదికను తయారు చేయాలని నిర్ణయించారు. ఫిలిం నిర్మాణంలో అభిరుచి కలిగిన వారికి ట్రైనింగిచ్చి యివ్వటానికి ఏర్పాట్లు కావించాలని సూచించారు.

ప్రఖ్యాతి గాంచిన ఆదపెత్తన

ఈ చిత్రం తూకెల 81వ రోజు విడుదలవుతోందని తెలుస్తోంది.

జెమినీవారి విజయకోట వీరుడు

ఈ చిత్రం ఆగస్టు 15 విడుదలవుతుందని తెలుస్తోంది.

గ్రంథావలోకనం

నెహ్రూ చరిత్ర

రచయిత: కవిరాజు కొండవీటి వెంకటకవిగారు, వెల: మూడు రూపాయలు, భారతి ప్రెస్, తెనాలిలో ముద్రితం. "కవిరాజ పుష్పమాల"లో ఇది తృతీయం.

భారత జాతీయ నాయకులలో నెహ్రూ ఖండఖండాంతరాల పేరన్నికగన్నవారు. ఆయన జీవితాదర్శాలనుండి ఉత్తేజం పొంది ఎవరైనా కావ్యాలు అల్లవచ్చు ఈ పుస్తకం అటువంటిదేనని దీనికి పెట్టిన పేరు చెబుతున్నది. స్ఫురింపజేస్తుంది. కాని ఇది నెహ్రూగారి ఆత్మకథకు భావానువాదం; నెహ్రూగారి చరిత్ర ప్రథమ ఖండం ఇది.

కవి భావావేశం కలవారు. తమకు నెహ్రూగారి జీవితాదర్శాలు నచ్చివుండవలెనే ఆయన ఆత్మకథకు కావ్యరూపం కల్పించారు. అయితే ఇది ఆత్మకథకు అనువాదం అయినందువల్ల కవి తన భావాలకు పాదులు పెట్టుకొనక తప్పిందికారు.

ఈ కావ్యంలో కవితకే ప్రధాన వస్తువుగా స్వీకరించడం ఉచితం. "కృతిప్రశంస"లో పూర్వ కవిస్తుతి చాలా కానుంది. ప్రాచీనకవుల రచనలంటే వీరికి అభిమానం మొదలు స్తుతి పద్యాలే తెలియజేస్తాయి. "తిక్కన వాట్టి సత్కవులు తీర్చిన తీర్పుల నాకలింతలన్ మిక్కిలి ముద్దొనర్తువు" అని చెప్పుకొన్నారు.

తిక్కనకవులమాట అలావుంచి, తిక్కన" అల్పాక్షరముల నవల్పార్థ రచన" కావించినవాడు. చాలా పొందికగల మాటలతోనే పోయాడదని, ఒకశేళలోయినా రసభంగం కానివ్వకూడదని ఆయన ఆశయం. ముఖ్యంగా శబ్దాడంబరం గిట్టని కవి తిక్కన. కవితలో ఆయన ఆదర్శాన్ని వీరుపాటించలేకపోయినారని చెప్పవలసివుంది.

వీరి కవితలో పశ్చిమాంధ్రవ్యవహారంలోని శబ్దాలు, పాటలకు అనేకం ప్రయోగించ వచ్చాయి. భాషావిశుద్ధికి ఇలాంటి ప్రయత్నం ఎంతైనా అవసరం.

"అత్తమీదియాను దుత్తపై జాపించు, కడుమీయుఁగఁ బండు పయ్యెఁగా, (అల్పపంతోషి అని అర్థం), పొలం బియ్యమ తేనె పొంగలి, కిచ్చెడు గాలు దువ్వు, రట్టు పత్తుకలొంది, ఆకుపోసినరీతి, మూసి పెట్టు కాసిపోవు, ఆయెం బోయెను, గోఁడాదుట, జాడ - జడాలు, మాడిగిలఁబడు, తడిగుం పుల, అబ్బుమ్య"

ఇవన్నీ పశ్చిమాంధ్ర జనవ్యవహారంలో ఎక్కువగా వినపడతాయి.

ఈదిగువపద్యాలు కడుహృద్యంగా వున్నాయి.

"మేపుమేసి పనికిమెడ ఛాఁపగాబోక కొమ్ముగొట్టు తంటె కోడె కృషికి భారమగును, బండి పాతిన నెనమీటు నిత్తకపురుకొన్నఁ గీడులేదు"

"తిరిపెదువాఁడును, నూరక తిరిగెడు చరణమ్ము, పెపుడు తిట్టెడు నోరుక్ గుతిశుడికి నిలిచియుండుట పారయదు, పైపదని విడువఁ బోవుట యింతే"

పైపద్యాలలో రెండవది ఒక సామెతకు చేసిన చక్కనిఅనువాదం.

"నిత్య సత్యమ్ములకు నిలయమౌ సంసారి, చేదుమేయ జగము చెడదె పడదె", "ఉమ్మి మింగినఁ గడుపు చిమ్చోర్వఁగలదె", "నీరవిన గుండె నీరగు నేన్పు లేమి", "చేత యొక్కటి సౌఖ్య సంసిద్ధి యొకటి"- చాలా చక్కగా చెప్పినారు.

ప్రతి అధ్యాయం అంతలో కవి సుందరీద్విపదలం వ్రాసినారు. ఇవి ధారాశుద్ధి కలిగి హృద్యంగా వున్నాయి.

—ఓబులరెడ్డి

స్వీకారం

సుజాత (నవల)

రచయిత:

శ్రీ కిష్టా ఆంజనేయశాస్త్రి

వెల: సాధారణ రు 3-0-0
మేలుజాతి రు 3-50

ప్రతులకు:

లీలావల్లిమర్స్ విజయవాడ-2

★

అనామిక (కథల సంపుటి)

రచయిత:

శ్రీ ఇంగువ శ్రీనివాస

వెల: రూపాయి

ప్రతులకు: సుమన్ ప్రచురణలు, కోస్టుపిధ, ఒంగోలు

★

భర్తను విడిచిన భార్య (డిటెక్టివ్ కథలు)

అనువాదకర్త:

శ్రీ మునుసూరి శ్రీరామ సుబ్బారావు

వెల: 60 నయాపైసలు.

ప్రతులకు:

విశ్వసాహితి ప్రచురణాలయ, దుర్గ (కయా) మండపేట.

★

బీదపిల్ల (నాటకం)

వెల: రూపాయి

బడిమేనేజరు (నాటకం)

వెల: రూపాయి.

కుమారప్రబోధము

వెల: రు 0-8-0.

రచయిత:

శ్రీ ముసగపాటి విశ్వనాథశాస్త్రి (విశ్వకవి)

ప్రతులకు:

మొదటి రెండిటికీ, లక్ష్మీప్రసాద్ అండ్ కో బాపట్ల - అని వ్రాయాలి. మూడవ దానికి, వెంకట్రామఅండ్ కో తెనాలి అని వ్రాయాలి.

★

శ్రీ దీపాల విచ్చయ్యశాస్త్రిగారి గ్రంథాలు

సాహిత్య సమీక్ష:
వెల: రు. 8-0-0

మధ్యమ వ్యాయోగము:
వెల: రు. 1-25

పంచరాత్రము: వెల: రు. 2-0-0

దూతవాక్యము: వెల: రు. 1-0-0

కర్ణభారము: వెల: రు. 0-75

పై నాల్గూ భాషవృత్తికి అనువాదాలు: ప్రతులకు రచయిత దీపాల బెల్లూరు-2. అని వ్రాయాలి.

పై పూర్తి లో సమాజ విజ్ఞాన కేంద్రాల కార్యక్రమం విఫలమైందని అక్కడివారు భావిస్తున్నట్లు శ్రీ ఎ. డి. గోళ్వాలా తెలిపారు.

రంగుచీర

(8 వ పేజీ తరువాయి)

లోపలికి పదా" అంటూ పిడుగులాగ అత్తగారు ప్రత్యక్షమయ్యేసరికి శ్రీలక్ష్మికి చెప్పరానంతబాధకలిగింది. తనకు యిష్టమైన ఒక వస్తువును కొనుక్కోడానికిగూడ స్వేచ్ఛ తనకు లేదు. ఇంటిలో జీవనపేడి జ్ఞప్తికి రాగానే అరుగుమీద కూర్చుని ప్రేమ చీకటి తున్న 'చిన్నాన్న'ని గట్టిగా కౌగలించుకొని పెక్కి పెక్కి ఏడ్చింది. పాపం! ప్రేమపాటి మాధుర్యం చీరకుంటుంది అని. మనుసులోనిది పిల్ల బాడిని ఎత్తుకుంటూ,

"ఏంరా బాబూ! నాన్నతోచెప్పి అమ్మకి అలాంటి చీరలు పనికొందాం. ఏం" అంటూ మనుమడుని ముద్దాడుతూ చిన్న నవ్వునవ్వింది. శ్రీలక్ష్మి మౌనంత్రిప్తుతూ,

"ఎందుకు కొనరూ! ఆయన కొన్నవి అతని మనుష్యుల కట్టాకొన్నవే." అంటూ తొందరగా లోనికిపోయింది. మనసులోనిది పలుకుతున్న కోడలినిచూస్తూ పెద్దిగారవ్వేసింది. అంతేగాని శ్రీలక్ష్మిఅన్న మాటలలోని భావాన్ని గ్రహించ కలిగస్థితిలో ఆమె లేదు! లేకపోతే కోడలుమాటకి ఆయిల్లు కొంపయుద్ధంగా మారిపుండేది.

నారాయణ పొదాలను పెళ్ళుడిగా చేస్తూ మధ్య మధ్య గొంతును పెంచింది 'చీరలు' 'చీరలు' అంటూ ఊపిరిలేనంతగాన్ని భారంగా గ్రుక్క తిప్పుకున్నాడు. మరో ఘడియకు ప్రొద్దు మంతమైంది. అక్కడక్కడ మబ్బు తెరలుకాటుకు కాకుమని ఆధారం లేకుండా మరి కొంచెం తొందరగా నారాయణ ముందుకు పాగిపోతున్నాడు. కళ్ళే పోయే జనంతో నగరం కిట కిట లాడుతుంది. నడుస్తున్న కొలది ఆయాసం ఎక్కువ అవుతోంది. ఆకి ఒకప్రక్క కాపలా కాసినట్లు కనుపుడి అంటిపెట్టుకుని 'కీర్తనలు' కీర్తిస్తోంది. "యీ పూట కూడా పస్తే శాలోలు" యీ మాట నారాయణని మరీ కృంగదీసింది! జీవితాంతం తాని పస్తులతో కాలం గడప వలసిందేనా! సమాధానం కోసం తానిగా కిళ్ళుమూడాడు. తనకోసం ఇల్లు, ఇల్లాలు పిల్లలు, అబ్బా...నారాయణ శరీరమంతా చెమటలు క్రమ్మేయి. తన కాళ్ళకోసం చీరల పొట్టాలు మూటా ఎదురుచూస్తాయి! ఎన్ని చీరలు అమ్మి దయ్యాయి? అనే ప్రశ్నకు సమాధానంగా చీరల మూటని తానిగా చూశాడు. పాపం! ఆ చీరలుమాత్రం ఏం చేస్తాయి! నాటికి నిజంగా జీవం వుంటే చీర కొనులేకని ఎవరైనా తిరస్కరించగలరా! నారాయణమాత్రం క్రాళ్లతోమాటలో బంధించగలరా! అన్ని చీరలు పెట్టెలోనికి తోసి తిరగగలడా! నారాయణ కాళికి ప్రతిఫలంగా తన పవిత్ర పాదరూపాల మీద పడ్డాయించుని ఆక చీరలు తానిగా పోళ్ళు విప్పాయి.

ఆలాగ ఎంతసేపు నిద్రపోయాడో లేచి చూచేసరికి ఆకాశమంతా అంధకారం అలుముకుంది. గొంతులోన తడి కూడా చెమ్మకుండా నప్పుడు ఆరిపోయింది. మూటని పట్టుకొని తొందరగా కొళాయిదగ్గరకు పరుగెట్టాడు నారాయణ కాని అర్థంచేసుకున్న కొళాయి కూడా మిటుగా నవ్వింది. "కానుకూడా ఒక కానిసనే. తన ప్రాణం కాలుగు

(మిగతా 7 వ పేజీలో)

తెనాలి భారతీయ నృత్య కళామండలి నిర్వాహకులు శ్రీ తక్రాల సాంబశివరావుగారి భూమార్తులు గంగావతరణం, వసుంధరాదేవి గారలు ఇటీవల ఉత్తరదేశంలో పలు రాష్ట్రాల్లో నృత్య ప్రదర్శనలు జరిపి ఆంధ్ర కళా ప్రతిభను ఇతర రాష్ట్రవాసులకు వ్యక్తంచేశారు. వీరు ఢిల్లీ వెళ్ళినపుడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌గారి భవనంలో నృత్య ప్రదర్శనం జరిపినపుడు తీసిన ఫోటో.

ఎడమనుండి: వసుంధరాదేవి, శ్రీ రాజేంద్రప్రసాద్, గంగావతరణం.

కృష్ణానదీమతల్లి

కృష్ణానదీమతల్లీ, నీ
చిరు గజ్జలరవళికి, నీ
పరివాహిక నిర్మలద్యుతికి
యివిగో నివాళులమ్మా.

పడమటి కనుమలె నీ పుట్టిల్లట
దక్షిణ దేశపు పంట తల్లివట
చల్లని కన్నుల దయదలచెదవట
మరువరానిదట నీ అపారకరుణ.
మలినమె నీలో మిగలదట,
మానవులను పునీతమొనర్చగ,
శ్రావ్యమైన సంగీతరవళితో
ధరణిలో పారి తరింపజేతువట.

మానవనీతి మరుగుపడగన
మరచిపోతివట కారుణ్యమును
కోపగించి కనులెర్రజేసి
ప్రవహించెదవట పరిపరివిధముల.

సాగరుడైనా భువిపై అలగడు
ఆ సాగరుడైనా పృథ్వంచులు
దాటడు
సాగరలీనవు అనంతవాహిని, త
త్సాగరము యింక జేయునట.

నీవలిగిన మా గుండెలె ఎండు
క్రోధము బూనిన కొంపలె మునుగు
కరుణతో మమ్ముల చల్లగజూచి
కలకాలం మముదయతో గావుము.
రంజితరాగ వివర్ణఛాయలే
అడుగునమేదిని అలరీతిగా
తెల్లని అభ్రం, పరిధిగచ్ఛత్రం
తీరని శోభతో పులకించెదవట.

నీ హృదయమె బహువిశాలమమ్మా
నీ పయోధరమె అనంతమమ్మా
ప్రకృతిని ఒడిలోన యిముడ్చుకొని
పావనుమములు భరింతువమ్మా.

పుడమితల్లికి తోబుట్టువవట
ప్రాణరీ నృపశంతు వితతులు
అంజలు లెత్తి నివాళు లిత్తురట

—కస్తూరి జితేంద్రనాథ్

రేడియో

సోమవారం జూలై 21

విజయవాడ (857 మీటర్లు)

ఉదయం: 7-15 భక్తి గీతము (హైదరాబాద్ నుండి రిలే); 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 1-0 సుగమ సంగీత్; 1-30 శాస్త్రీయ వాద్య సంగీతము; 2-0 వయోలిన్; 2-20 ఉ. పా. విద్యార్థులకు; 2-50 వయోలిన్; 3-0 మా॥ పా॥ విద్యార్థులకు తెలుగు భాషాభివృద్ధి: కావ్యములు, ప్రసంగము బృందగానము; సాయంత్రం: 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి?, అభ్యుదయ గేయము, భూదాన యజ్ఞము: తాత్విక నైతిక ఆధారములు, ప్రసంగం, చిన్న మొత్తాల పొదుపు, లాభసాటి వ్యవసాయము, ఎరువుల ప్రసంగము, ప్రకటనలు, ధోరణి, వాతావరణము; 7-15 గ్రామస్థులకు కార్యక్రమము అతిథి-ఆమె రూపాలు, రచన: రేఖాసుందరి; 7-40 శాస్త్రీయ సంగీతము; 8-0 అరిస్టాటిల్ నాటిక, రచన: కె వీరరాజు 9-25 ఫిల్మ్‌గీతాలు; 9-45 సుధీంద్రా పరిణయం; 10-30 సమాప్తి.

హైదరాబాద్ (405.4 మీటర్లు)

ఉదయం: 8-30 గ్లాటా సంగీత పాఠము; 8-45 సుభాష్ ఖాన్: తబ్లా; మధ్యాహ్నం: 3-0 మా॥ పా॥ విద్యార్థులకు: 6-15 గ్రామసీమ 7-15 గ్రామసీమ (విజయవాడ); 7-30 వితర్కోరణులు: ప్రతీదానికి అర్థాన్వేషణ, 7-40 చిత్తశించవలెను శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7-45 (విజయవాడనుండి) 8-0 (విజయవాడ నుండి); 10-30 సమాప్తి.

మద్రాసు-బి (211.8 మీటర్లు)

ఉదయం: 7-15 వాద్యసంగీతం; మధ్యాహ్నం: 12-0 కార్మికులకు; 1-0 గీతములు; 2-0 ఆకాశవాణి కార్యక్రమాలు; 2-20 ఉ॥ పా॥ విద్యార్థులకు 2-50 వయోలిన్: (విజయవాడ నుండి రిలే); 3-0 మా॥ పా॥ విద్యార్థులకు; సాయంత్రం: 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామస్థులకు; 7-30 వింతధోరణులు: (హైదరాబాద్ నుండి రిలే); 9-5 తీరిన కోరిక, రూపకము; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, జూలై 19

మధ్యాహ్నం 1 గంట వరకు

బంగారం ధరలు

తులము బంగారు	రు 108	8 0
మాసా	108	0 0
పవరణ	72	0 0
వెండి 100 తులములకు	181	0 0
1 తులము	1	13 6

ధాన్యం ధరలు

1 బెంబర (కొత్త)	రు 28	0 0
కంకిపన్నాలు	26	8 0
12 బెంబర	26	0 0
అక్కుర్లు	25	12 0
తమలపు	25	12 0
రోజామణి	25	0 0

బియ్యం ధరలు

28 బెంబర (కొత్త)	రు. 69	0 0
కంకిపన్నాలు	61	0 0
12 బెంబర	60	0 0
అక్కుర్లు	59	8 0
తమలపు	59	0 0
రోజామణి	58	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	52	0 0
కందులు	50	0 0
నల్లపెసలు (మూగాడి)	68	0 0
పచ్చపెసలు 280 పౌ॥	67	0 0
శనగలు (శేకాలి)	47	0 0
,, (పంజాబు)	42	0 0
ఫనిపాలు (90పౌనులు)	25	0 0
తులములు	43	0 0
ఆముదాలు	48	0 0
కంచదార (పుయ్యూరు)	104	8 0
కొబ్బరినూనె డజ్జా	39	0 0
కిల్లాలి మణుగు	10/11	0 0
బెల్లం ,,	8-8-0	5 8 0
మిర్చి ,,	17-0-0	19 0 0
పీతలి ,,	2-2-0	2 4 0
తింతపండు ,,		4 5 6
పత్తివిత్తనాలు ,,		88 0 0
పత్తివిత్తనపప్పు 177 పౌ		
గద్దెయ్యాకేటు	69	0 0
కోడాడ	70	0 0
నూనె మణుగు	17	8 0
,, కే 160 పౌనులు	20	4 0
కొబ్బరికాయలు 1000	197	0 0
నంచులు 100	102	0 0
డిటో ఫార్వర్డు	98	0 0
తవుడు రెండోపట్టు	10	8 0
,, మూడోపట్టు	11	8 0
ఆస్ట్రేలియా గోధుమ	44	0 0
జవ ,,	66	0 0
కందిపప్పు	61	0 0
శెనగ ,,	48	0 0
మైదా పెద్దకట్ట	54	0 0
చిన్న ,,	48	0 0
బొంబాయి రవ్వ	66	0 0

రంగుచీర

(5 వ పేజీ తరువాయి)

కంటలు క్రిందచే మునిసిపాలిటీ వారు కట్టి తీసుకుపోయారు" అంటూ జాలిగా చెప్పింది. పాపం! అది మాత్రం ఏంచేయగలదు! ప్రకృతి ప్రసాదించే నీళ్ళకి, భూమికి కూడా అధిపతులు వుంటారని ఆ అమాయకురాలికి ఏం తెలుసు? నారాయణ పాదాల్ని భారంగా వేస్తూ ముందుకు సాగుతున్నాడు. వెనుకనుండి "ఆగు" అనే శబ్దానికి ఎంతో బాధతో పాదాలు ఆపకలిగాడు. వెంటనే టార్చిలైటు కాంతిలో నారాయణ ముఖం పాలిపోయింది. ఎదురుగుండా పోలీసు వెంకటస్వామిని చూచేసరికి బిక్కముఖం వేశాడు...వెంటనే—

"ఎవరు నువ్వు?" అన్నాడు వెంకటస్వామి

"చీరలు అమ్ముకునే వాడిని బాబూ" అన్నాడు అలసిపోయిన నారాయణ.

"కావు నీవు దొంగవి" అన్నాడు వెంటనే వెంకటస్వామి యించుమించుగా జ్యోతిష్యం తెలిసినవాడిలాగున. వెంకటస్వామి నిర్ధారణకు నారాయణ కాళ్లుచేతులు నొణుకు ప్రారంభించాయి. అమాంతంగా ఒక మనిషి కాలూకు పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోవడం 'దొంగ' అని ఏలా నిర్ధారణ చేయగలరు? ఒకవేళ పూర్వజన్మలోని జ్యోతిష్కులే యీ జన్మకి పోలీసులుగా వచ్చారేమో అవుతున్నారా అనిపిస్తోంది నారాయణ తలమీద మాటని గిరవాటుగా లాగుతూ—

"దొంగవెధవ! ఎక్కడ దొంగలించావ్? చెప్పు". వెంకటస్వామి మాటలకు నారాయణ శరీరమంతా మెచ్చెకుటలు క్రమ్మాయి. చేతులు జోడించి "దొంగని కాను" అని మాత్రం దీనంగా అంటూ అతని గంభీర ముఖంలోకి జాలిగా చూచాడు. అయినా అతను జాలి పడవలసిన అవసరం ఏముంది? ఏమయినా అంటే "మాడ్యూటీ మేం నిర్వర్తించాం" అంటూ ఎంతో దేశభక్తిని ప్రదర్శిస్తాడు. "మాడ్యూటీ ఏమిటి?" అంటూ ఎదురుమిరపకాయ తిన్న కాకిలాగ ఎదురుప్రశ్న వేస్తే వాళ్ళ నడుటను వున్న టోపీరంగునుబట్టి యితరులమీద ప్రయోగిస్తే ప్రభుత్వం దృష్టిలో 'సెడిషనిస్టు' గా పరిణించబడతాడు. ఆ చీరటిలోనించి ఎన్ని పాపాలు...ఎన్ని హత్యలు...ఎన్ని ఘోరాలు..ఆ చీరటి తేనె కాగితంలో ఎంతగా యిముడ్చుకుంటుంది.

త్రోవకడకు వెంకటస్వామి ఎన్నో ప్రశ్నలు వేశాడు. నారాయణ కిల్లెంబండి వేడిబాప్పాలు రాల్చుతూ సమాధానాలు యిస్తున్నాడు. వెంకటస్వామి ఎందుకో చప్పున మనస్సు మార్చుకొని...

"మంచిచీరలు ఉన్నయ్యా!" అన్నాడు. నారాయణ ఆనందంగా అతని ముఖంలోకిచూస్తూ 'వున్నట్లుగా' బుర్రని ఊపాడు. వెంటనే నారాయణ తలమీద మాటని పట్టి పట్టుకొని ఆ దీపపు కాంతిలో విప్పాడు. పాపం! ఎన్నెన్నో పాపాలను చూస్తూ వికటంగా నవ్వే మనిషల్ దీపపుకాంతిలో చీరలు జిగజిగుమని మెరిశాయి. అన్నిచీరలు చూసి ఆఖరు చీరను వెంకటస్వామి అమాంతంగా పట్టుకున్నాడు. నారాయణ చప్పున ప్రశ్నించి.

"బాబయ్యా! యీ చీర ఒక అమ్మగారికి బాగా నచ్చింది బాబూ!"

అంటూ నారాయణ అసే అమాయకపు మాటలకి వెంకటస్వామి ఫకాలుమని నవ్వుతూ—

"అలాగా, పోనీ మా అమ్మగారు కట్టుకుంటారులే."

ఈమాటకు నారాయణ అమాయకంగా అతని ముఖంలోకి చూశాడు వెంకటస్వామి చీరను పట్టుకొని తనివితీర ఆ లైటుకాంతిలోనించి చూస్తున్నాడు. ఒక్కసారి కంఠం గద్గదమంటూ.

"ఏదోఅయిపోయింది. ఇకముందట అర్ధరాత్రి పూట తిరగకు"

వెంకటస్వామి చేతిలోని సంచిని క్రిందకు మీదకు ఒక్కసారి దులుపుతూ చీరను అందుకొని భద్రం చేస్తూ

"ఏదో నేను కాబట్టి ఊరుకున్నాను. స్టేషనుకి వెళితే అసలు మాటే నీకు దక్కదు. పో" అంటూ

డాక్టర్ పి. నరసింహారావు

(ఎమ్. ఎస్.) ఎఫ్. ఐ. సి. ఎస్. గవర్నమెంట్ సర్జన్; కె. జి. హాస్పిటల్: ప్రొఫెసర్, ఇ. ఎన్. టి. డిపార్టుమెంట్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్టణం, ఆంధ్రా యూనివర్సిటీ, సిండికేట్ మెంబర్)

ఉన్నత వైద్యశిక్షణకై భారత ప్రభుత్వపు స్కాలర్‌షిప్‌తో ఈ మధ్యనే ఆస్ట్రేలియాకు వెళ్ళారు.

బీదల ఇళ్ళు తీయించడానికి అధికారుల యత్నం

మార్కాపురం, జూలై 18

మార్కాపురంలో ఎరుకలు, వడ్డెలు, మొదలగు విముక్త జాతులకు చెందిన బీదలు పోరంబోకులలో కట్టుకొన్న ఇళ్ళు డిస్టిక్ట్ కలెక్టరు పడగొట్టాలని నోటీసులు జారీచేశారు. వీరు ఈ పోరంబోకులలో ఇళ్ళు కట్టుకోవటం ఆక్షేపణీయం కాదని కర్నూలు జిల్లా రక్షణ సమితి ఆఫీసరు, పట్టణంలోని పెద్దలు, అధికారులకు తెలియజేశారు. కాని అధికారులు మంకుతనంమాత్రం వదలలేదు ఇళ్లుపీకేయాలంటే పీకేయాలని పట్టుపడుతున్నారు. ఇందువల్ల బీద ప్రజల్లో చాలా సంచలనం బయలుదేరింది.

కోనసీమ సహకార బ్యాంకు ఎన్నికల్లో గుద్దులాటలు

అమలాపురం, జూలై 18

నేడు జరిగిన కోనసీమ సహకార బ్యాంకు ఎన్నికలలో కాసనసభ్యులు శ్రీ నడింపల్లి రామభద్రరాజు, శర్మగారు, శ్రీ పెమ్మత్స సత్యనారాయణరాజు వర్గాలు డైరెక్టర్ పదవులకు పోటీలు చేశారు. శ్రీ పెమ్మత్స సత్యనారాయణరాజువర్గం గెల్చింది. కాని ఎన్నికల సందర్భంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడి తుదకు బూటు కాళ్ళతో తన్నుకోవడం దిగింది.

యువగాయకులకై రేడియోవారి అన్వేషణ

విజయవాడ, జూలై 17

మంచి యువగాయకులను ఎన్నుకొని వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఆలిండియా రేడియోవారు ప్రతిరేడియో ప్రసారక్ కేంద్రంలోనూ ఒక పోటీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటీలో పెగ్గినవారిలో కర్నాటక సంగీత ఫక్కీకి సంబంధించిన గాయకులకు మద్రాసులోనూ, హిందూస్థానీ సంగీత ఫక్కీకి సంబంధించిన గాయకులకు ఢిల్లీలోను తుది పోటీలు జరుపుతారు.

ఈ పోటీల్లో 58 సెప్టెంబరు 15 నాటికి 16 - 21 ఏళ్ల లోపల వయస్సున్న యువతీ యువకులు పాల్గొనవచ్చు. గాత్ర, వాద్యసంగీతాలు రెండింటిలో ఈ పోటీలుంటాయి. ఇందులో పెగ్గిన వారికి రేడియోవారు ఉచితరీతిని బహుమానిస్తారు. పోటీలో పాల్గొన దలచిన వారు తమకు సమీపంలో ఉన్న రేడియోస్టేషను డైరక్టరుకు వ్రాయాలి.

రామసముద్రంలో యువజన సంఘం

రామసముద్రం, జూలై 16

పుంగనూరు తాలూకా రామసముద్రం గ్రామములో నిన్న రాత్రి తాలూకా యువజన సంఘము యేర్పాటు చేయబడినది 40 మంది సభ్యులుగా చేరారు. శ్రీ జి. వెంకటప్పను అధ్యక్షులుగను శ్రీ హైదర్ సాహెబ్‌ను ఉపాధ్యక్షులుగను శ్రీ జి. మునెప్పను కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

రామసముద్రం ఫిర్కా రైతుల ఆందోళన

పుంగనూరు, జూలై 15

పుంగనూరు తాలూకా రామసముద్రం ఫిర్కా రాగిమాకులపల్లె గ్రామములో నిన్నరాత్రి శ్రీ ముద్దంగిరి కృష్ణప్పగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. సభకు చుట్టుపట్ల వున్న గ్రామాల రైతులనేకులు హాజరయ్యారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కండికోట గోవిందస్వామి రైతుల కర్తవ్యము - నేటి ప్రభుత్వములో పీడిత రైతాంగమునకు జరుగుతున్న అక్రమములు గురించి ఉపన్యసించారు.

తర్వాత రామసముద్రం ఫిర్కాలోని రైతులందరకు 'అడ్డకాండ'కు ఫారెస్టు డిపార్టుమెంటువారధికారి ఇచ్చినట్లు నోటీసులు వచ్చినవని ఈ ఫారెస్టు గార్డులు రైతులందరిని చాల దబాయిస్తున్నారని, రైతులు తమ పశువులను మేపుకొనుటకు వేరుస్థలములేదని కొండలో పశువులు మేపుకొనటానికి రైతులకు గల హక్కులను తిరస్కరించడం అన్యాయమని వ్యవసాయ మంత్రికి రైతులు విజ్ఞప్తి పంపుకొన్నారు.

పార్టీనిధికి విరాళాలు

వినుకొండ, జూలై 16

వినుకొండ పట్టణ కాండిబంగారు పనివారల సంఘంతరఫున కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 100 లు విరాళం తోలిదినాదశి తిరుణాల సందర్భంలో జరిగిన బహిరంగసభలో సమర్పించారు.

జీతాల హెచ్చింపు కైవెన్ జీపుల గ్రామోద్యోగుల ఆందోళన

గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి సూచన

గుంటూరు, జూలై 18

వేతనాల హెచ్చింపుకై గ్రామోద్యోగులు, యస్. టి. వో. లు మ్యాంగా ఆందోళన చేయాలని గుంటూరు జిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావు నేడొక ప్రకటన చేశారు. వారి ప్రకటనలో ఇలా ఉంది:

ప్రభుత్వం, తక్కువ వేతనాలు పుచ్చుకునే వారికందరికీ, ఏకోన్నతి పెంపుదలచేయ సంకల్పించినందుకు సంతోషం.

ప్రథమంలో తక్కువ వేతనాల పరిమితి, రు. 100/- లని అన్నప్పటికీ రాష్ట్రంలోని జాస్ గెజిటెడ్ ఉద్యోగులకు, సూబాలు టీచర్లకు తలకు రు. 6/- లు చొప్పున పెంపుదలచేయడం జరిగింది. కాని, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కల 44600 మంది కరణం, మునసబులకు, పెట్టి పెంపుతాదులకు, పైవిధంగా పెంచడానికి విముఖత కలిగించారు.

యస్. జి. వో. లకు మాత్రం ఎక్కువ యిచ్చిన యిచ్చి వారు మాత్రమే లేదు కాని, కమిటీని నియమించి, వారి జీతం రు. 5, 3, 2 లు మాత్రమే శిఫారసు చేయించిన రెవెన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావుగారి విధానానికి మాత్రం నిరసన తెల్పుతున్నాము తక్కువ వేతనాలతో కుటుంబ పోషణ చేసుకోవడం, చాలా కష్టతరమై, కృశించి, కృంగిపోయే, యస్. టి. వో. లు, గ్రామోద్యోగులు, వేతనాల సమస్యకు సంబంధించినంతవరకు కలిసికట్టుగా వ్యవహరించితే, ఎంతో బాగుంటుందని నూచిస్తున్నాను రాయలసీమ, తెలంగాణా, గ్రామోద్యోగుల సంఘాలు, ఆంధ్ర రాష్ట్ర సంఘంతో కలిసి వ్యవహరించుటకు అంగీకరించనంతవరకు ఏమీ ప్రయోజనంలేదని గ్రహించవలసి వస్తుంది.

భద్రాచలంలో ద్యోగుల పైఖరికి హర్షం

పెద్దాపురం, జూలై 17

భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులు, ఈనెల 14 నుండి తమ ప్రారంభింపనున్న "ప్రత్యక్ష చర్యను" విరమిస్తూ సమర్పించుకొన్నారు. ఈ విషయమై తూర్పు గోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంఘ ప్రచార కార్యదర్శి శ్రీ సారంగు వరహాలరావు యిలా ప్రకటిస్తున్నారు.

యీ చర్యవల్ల, గ్రామోద్యోగుల సమస్య కేవలం ఆర్థిక సమస్యేగాని, ప్రభుత్వముతో కక్ష పెట్టుకొని ప్రభుత్వాన్ని యిబ్బంది పెట్టే ఉద్దేశము గ్రామోద్యోగులకు ఎన్నడూ లేదన్న విషయం మరియొకమారు మనం బుజువయింది యావత్తు ఆంధ్రరాష్ట్రి గ్రామోద్యోగులు కూడా గతంలో యిట్టి సామరస్య వైఖరినే అవలంభించారు.

ఇప్పుడు భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులు ప్రదర్శించిన సుహృద్భావ వైఖరిని ప్రభుత్వము వారు గమనించి తాలూకా గ్రామోద్యోగుల ప్రత్యేక సమస్యలను తగు విధముగా పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

కృష్ణాజిల్లా మత్స్య పారిశ్రామికుల సభ

విజయవాడ, జూలై 17

కృష్ణాజిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీల సభ నిన్న డాక్టరు అనిబిసెంట్ నాగభూషణంగారి అధ్యక్షతను జరిగింది. ఉప్పలూరు, తరిగొప్పుల, మద్దూరు, ఓంద్రపాడు, గొల్లపాలెం, మొదలగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సభలో మత్స్య పారిశ్రామికుల సహాయార్థం ఒక అర్థి సహకార సంస్థను నెలకొల్పవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూతీర్మానించారు. మత్స్య పారిశ్రామికుల స్థితిగతులను విచారించడానికి ఒక కమిటీని నియమించవలసిందిగాకూడా తీర్మానించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న ధనం సంఘటిత శక్తితో సద్వినియోగ పరుచుకోవలసిందిగా మత్స్య శాఖ సలహాను పాందుతూ పారిశ్రామికులు తమ అవసరం పెంపొందించుకోవాలని కూడా ఈ సభ కోరింది.

పంచాయితీలు, గ్రామాలలో చెరువులకు కాపలా పెట్టవలసినదనీ, గ్రామాధికారుల రక్షణ లేనందున సహకార సంఘాల చెరువులకు అధికారం వస్తున్నదని మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ లంక వీరరాఘవయ్యగారు అన్నారు.

ఎన్నికల ఖిల్వను దినుగుల చేసుకొనేందుకు వర్తకులకు లైసెన్సులను మంజూరు చేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది.

లేఖలు

అంతర గగుడు పనెన

మహాశయా,

మచిలీపట్నమునకు తాలూకా కొత్త, పాత చిల్కూరు గ్రామాల మధ్యన అంతర గగుడు వద్దనే ఒక వాగు వుంది. 4 చెరువులనుండి వచ్చేనీరు ఈ వాగులో కూడుతవి. చెరువుల అలుగులు వెళ్ళితే ఈ వాగులో నీరు లోతుగా పరదపారుతుంది. పూర్వం చిల్కూరు గ్రామం ఒక్కటే వుండేది. వారు దాటి వ్యవసాయ పనులు చేసుకొనుటకు వారడానికి, పోవడానికి ఇబ్బందులు పడలేక ముఖ్యమైన రైతాంగం అందరూ నివాస గృహాలు పదిలి వాగు దాటి కొత్త చిల్కూరు గ్రామం నిర్మించుకున్నారు. అయినా ఆ వాగుతో ఎదుర్కొనే సమస్యలు తీరిపోలేదు.

రెండు గ్రామాలకు కాలవసిన వ్యాపార దుకాణాలు అన్నీ పాత చిల్కూరు గ్రామంలో వున్నవి. ప్రతినిత్యమూ నీటిలోనుండి పోక తప్పటలేదు.

రెండు గ్రామాలకు సంబంధించిన స్కూలు కొత్త చిల్కూరు గ్రామం ప్రక్కనవుంది. స్కూలుకు తప్పే మెజారిటీ పిల్లలు పాత చిల్కూరు నుండి వాగుదాటి రావాలి.

చిల్కూరు ప్రజలపైన గతంలో 38 వేల రూపాయలు సాముదాయిక జరిమానాలు వేసి వసూలు చేశారు. దానిని గ్రామ సమిష్టి కార్యక్రమాలకు వినియోగించాలనే అభిప్రాయం వున్నప్పటికీ ఈ డబ్బును చిల్కూరు గ్రామానికి ఏవిధంగా మంజూరు గించలేదు. అందువల్ల ప్రజలపై భారం వేయకుండా అంతర గగుడు పనైన వంతెన పని ప్రారంభించుటకు జిల్లాబోర్డు వారికి ఇచ్చుటకు అంగీకరించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. పని ప్రారంభించితే గ్రామప్రజలు శారీరకంగా సహాయం చేయుటకు సిద్ధపడతారు గ్రామాభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డి. నారాయణరావు,
తాలూకా రైతుసంఘ
సహాయ కార్యదర్శి.

కొత్తపట్నం హరిజనుల ఇక్కట్లు

మహాశయా,

ఒంగోలు తాలూకా కొత్తపట్నం హరిజనులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశం నివాసయోగ్యంగా లేదు మట్టూ చేలైనందున దోమలాటు కలవు మలేరియాకు నిలయమైనది వర్షము ఎక్కువైతే భూమి నెమ్మెక్కి, నట్టిల్లుగూడ నీటిబుర్దగా వుంటుంది. ఈ గ్రామం జాతీయ విస్తరణ కేంద్రములో చేర్చబడిన పిర్కుటగూడ ఈ సమస్యను పరిష్కరింపబడకపోవడం మిక్కిలి శోచనీయం.

హరిజనవాడకు ఒక ఫర్లాంగులో పడమరవైపు నిరుపయోగంగా వున్నదంత భూమివుంది గ్రామం చుట్టుపక్కల హరిజనులను చేరదీయగాదనే తత్వంతో ఆ భూమి విషయం అభ్యంతర పెడుతున్నారు. హైందవులాతికి పరమ పవిత్రంగా భావించే కాశీ విశ్వనాథుని ఆలయంలో సహితం హరిజన ప్రవేశం నిరభ్యంతరంగా జరుగుతున్నది. ఈ తరుణంలోగూడ, గ్రామం సరసకు హరిజనులను చేర నీయరాదనడం హాస్యాస్పదం.

ఇట్లు,
షేక్ ఇమాంసాహెబ్,
ఒంగోలు.

బుక్కపట్నం ఫిర్కాపై ప్రభుత్వం చిన్నచూపు

మహాశయా,

ప్రభుత్వం అనంతపురం జిల్లాలోని దాదాపు 800 గ్రామాలలో మెట్ట భూములకు శిస్తు రిమిషన్ ఇచ్చింది. యీ తాలూకాలోని కొత్తి చెన్నా ఫిర్కాకుకూడ శిస్తు రిమిషన్ వచ్చింది. సంతోషం. కాని అంతకంటే అధ్వాన్న పరిస్థితులలో వున్నటువంటి బుక్కపట్నం ఫిర్కాకు యివ్వకపోవడం చాల అన్యాయం. ప్రభుత్వం తమ ఫిర్కాపైన పక్షపాతాన్ని చూపుతూవుంది గతంలోకూడ బుక్కపట్నం ఫిర్కాను బ్లాక్ డెవలప్‌మెంటు యేరియాగా గుర్తించకపోవడం, కరెంటు సప్లయి చేయకపోవడం, జరిగింది. యం. యల్. ఎ. గారి స్వగ్రామమైన పొమదుర్తికి కరెంటు రావడం, దానికి 4, 5 మైళ్ళలోపు దూరంలోవున్న గూనిపల్లి, శిద్దరాంపురం, కొత్తికోట, చన్నరాయుని పల్లె, మూరాల మొదలగు గ్రామాలకు రాకుండటమూ ప్రభుత్వం వహిస్తున్న పక్షపాతం అర్థమౌతుంది. ఇప్పటికైనా బుక్కపట్నం ఫిర్కాకు శిస్తు రిమిషన్ యిచ్చి కరెంటు సప్లయి చేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు,
బల్లిక నారన్న, కార్యదర్శి
గూనిపల్లి యువజనసంఘం.

కుంకపాళ్ళ 40 మైళ్ళ దూరంలో [illegible] మునిగి [illegible] చెరిపోయినట్లు తెలుస్తోంది.

విశాలాంధ్ర చందా దార్లకు విజ్ఞప్తి

చందా చెల్లించి పోస్టుద్వారా తెప్పించుకొనువారు, చెల్లించిన సొమ్మునకు, ఏతేదీవరకు పత్రిక మీకు వచ్చునో ఆ తేదీ మీకు వచ్చు పత్రిక అడ్రసుపైవేసి యుంటుంది. దీనితో పాటు మీ చందా నెంబరు కూడా వేసి యుంటుంది. దీనిని గమనించి తిరిగి చందా దారులుగా చేరువారు చందా అయిపోవు నాటికి సొమ్ము చెల్లిస్తూ మీ నెంబరు కూడా తెలియజేస్తూ ఉండాలి. ఉత్తరములు వ్రాయునప్పుడు కూడా మీ చందా నెంబరువేసి వ్రాస్తూ వుండాలి.

చందా వివరాలు

	పోస్టు ద్వారా
1 సంవత్సరచందా	26-0-0
6 మాసాలకు	13-0-0
3 మాసాలకు	6-7-5
2 మాసాలకు	4-6-0
1 మాసానికి	2-3-0

—మేనేజరు.

విజయవాడ మున్సిపాలిటీ

యీ క్రింద తెల్పిన పనులకు నిర్ణీత దరఖాస్తు ఫారములో సీల్డు టెండర్లు క్రింద సంతకము చేసిన హామీదారు 31-7-58 తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు మున్సిపల్ ఆఫీసులో తెరవబడును. ఏ కారణము తెలుపకయే, ఏ ఒక్క టెండరునైనను, లేదా అన్నిటినీగాని త్రోసిపుచ్చుటకు కాన్సిలుకు అధికారము కలదు. టెండరు ఫారములు 30-7-58 తేదీ సాయంత్రం 4 గంటలవరకు లభించును. ఇతర వివరములు దరఖాస్తుదారు పొందవచ్చును.

1. సి. కె. రెడ్డిరోడ్ ప్రక్కన, మున్సిపాలిటీచే ఆక్రమించుకోబడిన స్థలము చుట్టు గోడ వాల్ కట్టుట.
2. పశ్చిమ కెనాల్‌లో పలుచోట్ల 'పెయిల్ డిపోలు', 'ట్రాంచి లెట్రిన్స్' నిర్మించుట.
3. కట్టడములో 58-59 సంవత్సరపు 'మరమ్మతు' మరియు పాత్రికి మరుగు కాలువలు సరిచేయుట
4. మున్సిపల్ ఆఫీసు వాయవ్య సరిహద్దున ఒక షెడ్ నిర్మించుట.
5. టౌను ప్లానింగ్ శాఖ డ్రాయింగ్ సెక్షన్ వారికి పరికరములు సప్లయి చేయుట
6. పబ్లిక్ హెల్త్ శాఖవారికి పరికరములు, ఫర్నిచర్ సప్లయి చేయుట
7. పబ్లిక్ హెల్త్ శాఖవారి పెట్రోల్ ఇంజన్ కు డీజిల్ ఇంజన్ గా మార్చుట.
8. యూనిఫారం కుట్టుపని
9. పబ్లిక్ హెల్త్ శాఖవారికి లేబరేటరీ ఎక్విప్‌మెంటు సప్లయి చేయుట.
10. 1958-59 సంవత్సరపు జనరల్ స్టోర్సుకు 35 రకముల యితర వస్తువులు సప్లయి చేయుట.

(సం) ఇ. వెంకటరావు,
కమిషనర్ తనపున,
18-7-58

STEEL MASTER
స్టీల్ మాస్టర్



కుర్చీలు

ట్యూబులర్ ఫ్రేంతో ఫోల్డింగు కుర్చీలు యిండ్లకు, ఆఫీసులకు, క్లబ్బులకు స్కూళ్ళకు అందము నిచ్చును.

టేబుల్స్

త్రివిధ ఫోల్డింగు అంచుగల టేబుల్ పత్రపరచులకు వీలు. ఇళ్లకు, ఆఫీస్, క్లబ్, హోటల్స్‌లకు చక్కటి రంగులలో లభించును.

ప్రోడెక్షన్ కంపెనీలకు తయారు చేసికొని ఏజెంట్లు: మాధవ & కో.,
పార్కురోడ్. విజయవాడ - 1.